ప్రజాశక్తి

బుధవారం 5 ఫిబ్రవరి 2025 8 పేజీలు




గుంటూరు పల్నాడు

అపరాల ధరల పతనం

రైతులకు తప్పని నిరాశ - అంతర్జాతీయ మార్కెట్ కారణమంటున్న వ్యాపారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అపరాల సాగు ఈ ఏడాది ఆశించిన స్థాయిలో లేకున్నా ధరలు మాత్రం గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంగా వ్యాపారులు చెబుతున్నారు. దీంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులకు నిరాశ ఎదురవు తోంది. రాష్ట్రంలో ఉత్పత్తులు బాగున్నా ఇతర దేశాల నుంచి దిగుమతులతో శనగ, కంది ధరల పతనానికి దారితీసింది. ఆస్ట్రేలియా నుండి శనగ దిగుమతులు, మయన్మార్ నుండి కందుల దిగుమతి వల్ల ఉమ్మడి జిల్లాలో ఈ పంటలను సాగు చేసిన రైతులకు నష్టాలు మిగులుస్తున్నాయి. గత రెండు నెలల కాలంలో శనగ, కంది, మినుము, పెసర ఉత్పత్తులకు క్వింటాల్‌కు సగటున రూ.3 వేల వరకు ధర తగ్గింది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి వరకు దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల పప్పు ధాన్యాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనియ వ్యాపార వర్గాలు తెలిపాయి. ఒకవైపు ధరల్లేక మరోవైపు పెరుగుతున్న సాగువ్యయం వల్ల రైతులకు నిరాశ మిగులుతోంది.



మొక్కజొన్న, జొన్న, కందిపైర్లు

ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం లేకపోవడం వల్ల 2024-25 వార్షిక సంవత్సరంలో ఖరీఫ్, రబీలో అపరాల సాగు గణనీయంగా తగ్గింది. ఖరీఫ్‌లో ఆగస్టు 31, సెప్టెంబరు 1న సంభవించిన తుపాను వల్ల అతి భారీ వర్షాలతో అపరాల పంటలు నీటమునిగి దెబ్బతిన్నాయి. ఉత్పత్తి కూడా తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం సెప్టెంబరు తరువాత సాగు చేసిన శనగ పంటకి వర్షాలు సానుకూలంగా మారి

▶ 2లో

వైసిపి కౌన్సిలర్లు మాయం

- పిడుగురాళ్ల వైస్ చైర్మన్-2 ఎన్నిక మళ్లీ వాయిదా
- పోలీసులే కిడ్నాప్ చేయించారని మాజీ ఎమ్మెల్యే ఆరోపణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్నాడు జిల్లాలో పిడుగురాళ్ల మున్సిపల్ వైస్‌చైర్మన్-2 ఎన్నిక మరోసారి వాయిదా పడింది. అయితే వైసిపి కౌన్సిలర్లను కిడ్నాప్ చేశారని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆరోపించారు. తొలిరోజైన సోమవారం వైసిపి కౌన్సిలర్లు రాకుండా టిడిపి నాయకులు అడ్డుకోగా ఎన్నిక వాయిదా పడింది. రెండోరోజైన మంగళవారం 32 మంది కౌన్సిలర్లలో ఐదుగురు మాత్రమే హాజరవడంతో కోరం లేని కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఒ) అయిన ఆర్‌డిఒ మురళి ప్రకటించారు. పిడుగురాళ్ల మున్సిపాల్టీలో మొత్తం 33 వార్డులకుగాను గత స్థానిక ఎన్నికల్లో వార్డులన్నింటినీ వైసిపి ఏకగ్రీవం చేసుకుంది. సాధారణ ఎన్నికలప్పుడు ఒక కౌన్సిలర్ టిడిపిలో చేరారు. వైస్‌చైర్మన్-2గా వ్యవహరిస్తున్న 7వ వార్డు కౌన్సిలర్ కె.ముక్కంటి అనారోగ్య కారణాలతో మృతి చెందగా వైస్‌చైర్మన్ ఎన్నిక చేపట్టారు.



ఎన్నికకు హాజరైన ఐదుగురు కౌన్సిలర్లు

15వ వార్డు కౌన్సిలర్ రేపాల రమాదేవిని ఎన్నికోవాలని వైసిపి నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలిరోజైన సోమవారం 26 మంది కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం వద్దకు రాగా వారు లోపలికి వెళ్లకుండా టిడిపి నాయకులు అడ్డుకున్నారు. నిర్ణీత సమయంలో కౌన్సిలర్లు రాలేదనే కారణంతో ఎన్నికలను మంగళవారానికి ఆర్‌ఒ వాయిదా వేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా వైసిపికి చెందిన 32

▶ 2లో



మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

వ్యవసాయాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

నేడు జిల్లా వ్యాప్త నిరసనలు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని జిల్లా వ్యాప్తంగా బుధవారం జరిగే నిరసనలను జయప్రదం చేయాలని రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు పిలుపునిచ్చారు. సంఘం మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన తాడేపల్లిలోని మేక అమరారెడ్డి భవన్లో రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం జరిగింది. శివశంకరరావు మాట్లాడుతూ దేశంలో 70 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నా కేంద్ర బడ్జెట్‌లో మాత్రం 2.5 1 శాతమే కేటాయించారని, ఎరువుల సబ్సిడీలో రూ.3412 కోట్లు కోత విధించారని విమర్శించారు. వ్యవసాయ కూలీలు, కౌలురైతుల గురించిర మద్దతు ధరల గురించి ప్రస్తావనే బడ్జెట్లో లేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి 2020- 21 బడ్జెట్లో రూ.1,110170.86 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు రూ.86 వేల కోట్ల మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5396 కోట్లు కేటాయిచినా నిర్వాసితుల పరిహారం, పునరావాసం గురించి ప్రస్తావనే లేదని మండిపడ్డారు. బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం సరికాదన్నారు. సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరరావు, రైతుసంఘం నాయకులు డి.వెంకటరెడ్డి, పి.కృష్ణ మాట్లాడుతూ విభజన హామీలను కేంద్ర బడ్జెట్ విస్మరించిందని, ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్, దుగరాజుపట్నం పోర్టుకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావన లేదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా జరిగే నిరసనల్లో అందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో కె.ఈశ్వరరెడ్డి, టి.బక్కిరెడ్డి, టి.కొండయ్య, హనుమంతరావు, సాంబశివరావు పాల్గొన్నారు.



నాటిక ప్రదర్శనల వివరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సురేష్‌బాబు తదితరులు

సుందరయ్య కళా నిలయం ఆధ్వర్యంలో ఏప్రిల్‌లో

జాతీయ స్థాయి నాటిక పోటీలు

ప్రజాశక్తి - యద్దపాడు

పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయం జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు ఏప్రిల్ 4, 5, 6 తేదీల్లో నిర్వహించనున్నట్లు కళా నిలయం వ్యవస్థాపకులు, తెలుగు నాటక రంగం పరిషత్‌ల సమ్మేళన వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు నాటిక ప్రదర్శన వివరాల పోస్టర్లను మండల కేంద్రమైన యద్దపాడు పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ కొన్నేళ్లుగా వినూత్న తరహాలో నాటికల ప్రదర్శనా పోటీలు నిర్వహిస్తున్నామని, గతంలో పుచ్చలపల్లి సుందరయ్య స్మారక నాటక ఉత్సవాల కమిటీగా ఉన్న సంస్థను పుచ్చలపల్లి సుందరయ్య కళానిళయంగా మార్పు చేశామని తెలిపారు. నాటిక ప్రదర్శనకు పారితోషికాలతో పాటు ఆయా విభాగాల్లో ప్రతిభా పాఠవాలు ప్రదర్శించిన రచన, దర్శకులు, నటీనటులకు వేరువేరుగా నగదు

▶ 2లో

నాటిక ప్రదర్శనల వివరాలు

తొలిరోజైన ఏప్రిల్ 4న అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి 'చిగురు మేఘం', ఉషోదయ కళానికేతన్ కత్రపాడు వారి 'కిడ్నాప్', అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి 'విడాకులు కావాలి' నాటికల ప్రదర్శన. రెండోరోజైన 5వ తేదీన శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరు వారి 'జనరల్ బోగీలు', యువభేరి థియేటర్స్ హైదరాబాద్ వారి 'నా శత్రువు', కళానికేతన్ వీరన్నపాలెం వారి 'ఋతువులు లేని కాలం', రసఝరి పొన్నూరు వారి 'గురితప్పిన వేట' నాటికల ప్రదర్శన. మూడో రోజైన 6వ తేదీన అమృతలహరి గుంటూరు వారి 'నాన్న నేనొచ్చేస్తా', మైత్రి కళానిలయం విజయవారి 'బ్రహ్మ స్వరూపం', ప్రత్యేక ప్రదర్శనగా మానవత యద్దపాడు వారి 'బావా ఎప్పుడు వచ్చితీవు' నాటికల ప్రదర్శనలు ఉంటాయని సురేష్‌బాబు వివరించారు.

పెట్రోల్ పోసుకుని రైతు ఆత్మహత్యాయత్నం

భూమి సమస్యపై 8 నెలలుగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



రైతును తీసుకెళ్తున్న పోలీసు

తన భూమిని అన్యాయంగా ఆక్రమించారని, 8 నెలలుగా ప్రభుత్వ కార్యలయాల చుట్టూ తిరిగినా అధికారులు న్యాయం చేయలేదనే అవేదనతో రైతు మంగళవారం పిడుగురాళ్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు గమనించి ఆగ్గిపెట్టెను లాకోకవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. దీనిపై బాధిత రైతు వివరాల ప్రకారం.. రాజుపాలెం మండలం కొటనెములిపురికి చెందిన దేశిరెడ్డి రమణారెడ్డి భార్యకు కొనంకిలోని 279-15 సర్వే నంబర్‌లో ఎకరం పొలాన్ని పుట్టింటివారు 36 ఏళ్ల కిందట పసుపు కుంకుమ కింద ఇచ్చారు. 2024 మార్చి 26న భార్య సోదరుడు దొడ్డ పెద్దిరెడ్డి ఆ పొలంలో 38 సెంట్లను అక్రమంగా అన్‌లైన్ చేయించుకున్నాడు. గత ఖరీఫ్ సీజన్‌లో వరి సాగుచేయగా పంటను పెద్దిరెడ్డి కోసుకున్నాడు. దీనిపై రమణారెడ్డి స్థానిక పోలీసలను ఆశ్రయించగా పెద్దిరెడ్డి నుండి నష్టపరిహారం ఇప్పించారు. ప్రస్తుతం సాగు చేసుకోనివ్వకుండా పెద్దిరెడ్డి అండ్డుకోవడంతోపాటు చంపుతానని బెదిరిస్తున్నాడని, అధికారులకు ఫిర్యాదు చేసినా, స్పందనలో విన్నవించినా ఫలితం లేకపోవడంతో విసుగుచెందిన రమణారెడ్డి మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. దీనిపై పోలీసులకు తహశీల్దార్ జె.మధుబాబు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి రమణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. రైతు సమస్యపై విరణ కోరేందుకు తహశీల్దార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించినా, కార్యాలయం వద్దకు వెళ్లినా స్పందించలేదు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆర్‌ఒ, ఎఆర్‌ఒలకు శిక్షణ

-2లో

వివేకానంద విద్యానికేతన్‌లో విలువలతో కూడిన విద్య

ప్రజాశక్తి - పెదకూరపాడు

గ్రామీణ ప్రాంతాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని శ్రీ వివేకానంద విద్యానికేతన్ సంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ శిరీష అన్నారు. మంగళవారం ఆ విద్యాసంస్థల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ తక్కువ ఫీజులతో మహా నగరాలలో ఉన్న విద్య సంస్థలకు దీటుగా అందిస్తున్నామన్నారు. విలువలతో కూడిన విద్య అభ్యసించినప్పుడే దేశం మరింత అభివద్ధి చెందుతుంది అన్నారు. విద్యార్థిని విద్యార్థులచే పలు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో రిటైడ్ ఇంటర్మీడియట్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి వి రమేష్, విద్యావేత్తలు కొల్లి నాగేశ్వరావు, పి రాఘవ రాజు, అధ్యాపక బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I KONGARA JAYANTHI (Before Marriage), W/o Ankamma Rao Boyapati presenting residing at 4-20-33/A, 1st Floor, 4th Line, Navabharatnagar, Guntur-522006, Andhra Pradesh, India. Have changed my name to **BOYAPATI JAYANTHI (After Marriage)**. Hence Forth i will be known as **BOYAPATI JAYANTHI** will be Applicable for all purposes here after.

NOTICE
IN THE COURT OF THE PRL CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
A.S No:40/2024

Between:
M/s.Sharat Chandra Cold Storage Pvt.Ltd,Rep.by it's Authorised Signatory Saripudi Sitha Ramaiah ..... Appellant
And
Union Bank of India,Pattabhipuram Branch, Guntur,Rep.by it's Branch Manager and Anoher …… Respondents
To.
R-2: Maddi Naga Sailaja, W/o.Bala Karuna Kumar, R/o.Door No.24-15-40, 4th lane Nallacheruvu, Guntur City & Dist.

పై నెంబరు అప్పీలులో R-2 అయిన మీకు పై కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు ముట్టన్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:04-03-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 04-03-2025

యన్.దుర్గా ప్రసాద్,
ఎ.ఆంజనేయ ప్రసాద్,
అప్పీలెంట్ తరపు అడ్వకేట్స్,
గుంటూరు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE III ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION)::GUNTUR
I.A.No.516/2024 and O.S.No.490/2024

Between:
Thokala Srikanth ….Plaintiff (Petitioner)
And
Annapureddy Nagi Reddy ….Defendant(Respondent)
To,
Annapureddy Nagi Reddy,
S/o.Annapureddy Sambi Reddy, R/o.Flat No.5B, 5th Floor, K.R.Villas, Vidya Nagar Extension, Guntur-522007

పై నెంబరు దావాలో మరియు సదరు దావాలోని ఐ.ఎ.నెం: 516/2024 ఇన్ ఓ.యస్.నెం.490/2024 పిటీషనులో ప్రతివాది (రెస్పాండెంటు) అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసు/సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-02-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:20-02-2025

యస్.మార్కండేయులు,
కంతేటి శ్రీనివాస రావు,
వాది/పిటీషనరు తరపు న్యాయవాదులు,
గుంటూరు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, NARASARAOPET
I.P. NO. 87/2023

Between :
Pula Rama Rao .... Petitioner
Vs
Bollu Bhuvaneswara Rao and 22 others .... Respondents
Respondent No.2 : Thiruveedhi @ Thiruveedhula Vijay Kumar
R4 : Doddi Maha Lakshmi W/o Late Venkateswarlu
R5 : Doddi Pedda Sreenu S/o Late Venkateswarlu
R6 : Doddi Kotaiah, S/o Late Venkateswarlu
R9 : Divvela Suresh S/o Late Venkateswarlu
R11 : Grandhe Hymavathi W/o Jagadeesh
R21 : Galam Yedukondalu S/o Chandraiah
R22 : Doddi Suresh S/o Subbaiah
R4, R5, R6, R21, R22, are R/o Pamidimarru, Narasaraopet Mandal,
R2, R9, R11 are R/o Narasaraopet Town and Mandal.

పై నెంబరు ఐ.పి. దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్స్‌పై ఐ.పి. దాఖలు చేసి సదరు పిటీషనర్‌ను ఇన్‌సాల్వెన్సీగా డిక్లేర్ చేయమని కోరియున్నాడు. సదరు ఐ.పి.లో చూపబడిన రెస్పాండెంట్స్ R2, R4, R5, R6, R9, R11, R21, R22 కి ఎన్నిసార్లు బత్తా కట్టిననూ వుండి కూడా తీసుకొని వుండలేదు. ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనుట లేదు. అందువలన శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద పేపరు పబ్లికేషను ద్వారా పబ్లికేషన్ ఇవ్వమని శ్రీ కోర్టువారు ఆర్డరు ఇచ్చియున్నారు. శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం ఈ పబ్లికేషన్ ఇవ్వటం జరిగింది. ఇందులోని పై రెస్పాండెంట్స్ R2, R4, R5, R6, R9, R11, R21, R22 కు ఆక్షేపణలు వున్నచో మీరు కాని, మీ తరపు లాయరు గాని హాజరై ది. 25-2-2025 తేదీన మీ ఆక్షేపణలు ఉదయం 10-30 గం.లకు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 25-2-2025
ఉదయం గం.10-30 ని.లకు **ఇట్లు**

సింధుకూరి శ్రీనివాసరావు,
సింధుకూరి అఖిల,
అడ్వకేట్స్, నరసరావుపేట.
సెల్ : 9440219852

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట ఆదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
డేటార్ ఐ.పి.నెం.03/2025

బిట్వీన్
తోట పిచ్చయ్య .... పిటిషనర్
వర్సెస్
ఎమ్.సుబ్బారెడ్డి మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు
To
1.ముచ్చుమారి సుబ్బారెడ్డి, 2.బొర్రా రాణి, 3.యర్రగుటి కోటిరెడ్డి, 4.చీమల సరస్వతి, 5.పేరం చెన్నమ్మ, 6.అంచ సూర్య చంద్రరావు, 7.సాధు యోగయ్య, 8.నెలూరి వెంకట సుబ్బులు, 9.తోట సత్యనారాయణ, 10.తోట హనుమంతరావు, 11.తోట నారాయణ,12.తోట యోగమ్మ, 13.పేరం విజయలక్ష్మి, 14.పల్లబోతుల సీతమ్మ, 15.కొమ్మినేని శివమ్మ, 16.దొడ్డ రాజ్యం, 17.సింగంశెట్టి శివమ్మ, 18.పల్లబోతుల రాములు, 19.చిమట శ్రీనివాసరావు, 20.చిమట గోపి, 21.ఎడపలపాటి వరలక్ష్మి, 22.కొర్రపాటి విజయ, 23.అడ్డగళ్ల నాగేశ్వరరావు, 24.రెడ్డిబోయిన రమణమ్మ, 25.అరిగల వెంకటరావు, 26.చిన్నపరెడ్డి చంద్రకళ, 27.పేరం రామిరెడ్డి 28.కొమ్మినేని అంజమ్మ, 29.రాసంశెట్టి వీరాంజనేయులు, 30.మన్నెం అక్కమ్మ, 31.మురం నాగిరెడ్డి, 32.పల్లబోతుల రామకృష్ణ, 33.బొమ్మిశెట్టి మహంకాల రావు, 34.ఆకుల సుబ్బారావు, 35.తోట శంకరరావు, 36. గంగూరి శ్రీలక్ష్మి, 37.కొల్లూరి అంబారావు, 38.ముచ్చుమర్రి ధర్మారెడ్డి, 39.సిరిపల్లి సంజీవరావు, 40.నంబుల కొండయ్య, 41.కాకర్ల సీతయ్య, 42.మర్రి కోటయ్య, 43.షేక్ మస్తాన్, 44.కుంచల దానయ్య, 45. కుంభ నాగేశ్వరరావు.

పై నెంబరు పిటిషనులోని పిటిషనరు 1 to 45 రెస్పాండెంట్లు మీద ఐ.పి దాఖలు చేసుకొనివున్నాడు. సదరు ఐ.పి లోని 1 to 45 రెస్పాండెంట్లు కాకుండా ఇంకను ఎవరైనను వున్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 28.02.2025 వ తేదీన ఉదయం 10-30 ని"లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేని యెడల పరోక్ష మందు తీర్మానించబడును.

వాయిదా:28-02-2025

పి.హరనాధ బాబు,
బి.సలీం,
పిటిషనరు తరపు అడ్వకేట్లు,
అరండల్ పేట, నరసరావుపేట.
సెల్ నెం:800 85 89 800

అపరాల ధరల పతనం

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడులు ఆశాజన కంగావున్నాయి. ధరల లేమి రైతులను కలవరపరుస్తోంది. గతేడాది ఇదే రోజుల్లో కందులు క్వింటాళ్ రూ.10-12 వేలు పలకగా ప్రస్తుతం రూ.6500-7500 మాత్రమే పలుకుతోంది. మినుములు, పెసల ధరల పరిస్థితి కూడా ఇంతే ఉంది. శనగ ధరలు క్వింటాళ్ గతేడాది రూ.8 వేల వరకు పలకగా ఇప్పుడు రూ.5 వేలకు తగ్గాయి. గరిష్టంగా అన్ని రకాల అపరాల ఉత్పత్తులకు క్వింటాళ్‌కు రూ.3 వేల వరకు తగ్గాయి. అయితే హోల్‌సేల్ మార్కెట్‌లో కొంత ధరలు తగ్గినా రిటైల్ మార్కెట్‌లో ధరలు తగ్గడం లేదు. ప్రధానంగా మాల్స్‌లో కంది పప్పు, మినప గుళ్ల ధరలు కిలో రూ.130కు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై సంబంధిత శాఖలు జోక్యం చేసుకుని వినియోగదారుడికి వెసులుబాటు కల్పించేందుకు కృషి చేయడం లేదు.

రబీ రైతుల దిగాలు : ప్రస్తుత రబీ సీజన్‌లో రెండో పంటగా అపరాలు సాగు చేసిన రైతులు దిగాలుగా ఉన్నారు. రబీలో గుంటూరు జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.48 లక్షల ఎకరాల్లో సాగైంది. పల్నాడు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల అంచనాకుగాను లక్షా 10 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగయ్యాయి. రెండు జిల్లాల పరిధిలో కనీస విస్తీర్ణంలోనే దాదాపు 66 వేల ఎకరాల్లో రబీ సాగవ్వలేదని అధికార వర్గాలు తెలిపాయి. కృష్ణా డెల్టా పరిధిలో వరి స్థానంలో రబీ సాగుకు ఎక్కువ మంది రైతులు జొన్న, మొక్కజొన్న, మినుము, పెసంకు మొగ్గుచూపారు. రబీ సీజన్‌లో 2,500 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఖరీఫ్‌లో వరి కోతల తరువాత రబీలో జొన్న సాగు ఈ ఏడాది 49 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 26 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. మొక్కజొన్న 52 వేల ఎకరాలకు గాను 46 వేల ఎకరాలలో సాగు చేశారు. మినుము, పెసర, శనగ తదితర పంటలు 90 వేల ఎకరాల్లో వేస్తారని అంచనా ఉండగా 76 వేల ఎకరాల్లో సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 10 వేల ఎకరాల్లో కంది సాగు చేయాల్సి ఉండగా 5800 ఎకరాలు, 30 వేల ఎకరాల్లో శనగ సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 17 వేల ఎకరాల్లో సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 60 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 30 వేల ఎకరాల్లోనే సాగైంది. 21 వేల ఎకరాల్లో మొక్కజొన్న వేస్తారని భావించగా ఇప్పటి వరకు 25 వేల ఎకరాల్లో సాగు చేశారు. పొగాకు విస్తీర్ణం 4200 ఎకరాలకు గాను 14 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇతర పంటలు 9 వేల ఎకరాల్లో సాగు చేశారని అధికార వర్గాలు తెలిపాయి.

వైసిపి కౌన్సిలర్లు మాయం

(మొదటి పేజీ తరువాయి)

మంది కౌన్సిలర్లలో ఐదుగురే హాజరయ్యారు. వీరిలో 15వ వార్డు కౌన్సిలర్ జోగిపర్తి సుజాత, 20వ వార్డు కౌన్సిలర్ కొత్త తులసి, 21వ వార్డు కౌన్సిలర్ కొత్త పుష్పలత, 28వ వార్డు కౌన్సిలర్ గర్రె నాగేశ్వరావు, 30వ వార్డు కౌన్సిలర్ ఉన్నం భారతి ఉన్నారు. 12 గంటల వరకూ చూసిన ఆర్ఒ ఎన్నికను వాయిదా వేశారు. వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు పంపుతామని, ఎన్నిక ఎప్పుడు నిర్ణయిస్తారో వారే తెలుపుతారని ప్రకటించారు.

ఇదిలా ఉండగా 12 లేదా 13 మంది వైసిపి కౌన్సిలర్లు ఎన్నికకు హాజరవకుండా పోలీసులే కిడ్నాప్ చేయించారని మాజీ ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 2 గంటలకు పోలీసులు కౌన్సిలర్ల ఇళ్లకు వెళ్లి కేసులున్నాయంటూ తీసుకెళ్లారని, వారిని ఎక్కడ ఉంచారో కూడా తెలియడం లేదని, ఫోన్లు కూడా కలవడం లేదని చెప్పారు. ఒక కౌన్సిలర్ కరిముల్లా ఫోన్ మాత్రం కలిసిందని, సిఐ డ్రైవర్ కొండా వచ్చి సిఐ రమ్మంటున్నారంటూ చెప్పాడని, పక్కనే కొంతమంది టిడిపి నాయకులు కారును ఏర్పాటు చేసుకుని ఉన్నట్లు వారి మాటలు వినిపించారని తెలిపారు. దీనికి పట్టణ సిఐ వెంకటరావు బాధ్యత వహించి కౌన్సిలర్లను విడుదల చేయాలని, లేకుంటే న్యాయపోరాటం చేస్తామని అన్నారు. దీనిపై ఎస్పీతో మాట్లాడ్డంతోపాటు ఎన్నికల కమిషన్ దృష్టికీ తీసుకెళ్తామన్నారు.

జాతీయ స్థాయి నాటిక పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

పారితోషికాలను అందించనున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణకు విభిన్న తరహాలో పలు రంగాలకు చెందిన 12 మంది న్యాయ నిర్ణేయితలుగా వ్యవహరించనున్నట్లు వెల్లడించారు. న్యాయం నిర్ణేయతలుగా న్యాయవాది, జర్నలిస్టు, ఉపాధ్యాయులు, గృహిణి, రైతు, వ్యాపారవేత్త కళాభిమాని తదితర రంగాలకు చెందిన వారిని ఎంపిక చేశామని చెప్పారు. వీరు మూడేళ్లుగా ఉప న్యాయ నిర్ణేయతలుగా వ్యవహరించారన్నారు. వీరిచ్చిన మార్కుల ఆధారంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేస్తామని వివరించారు. మూడ్రోజుల పాటు ప్రదర్శనలు ఉంటాయని, గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆహ్వాన పత్రాలు అందజేసి ఆహ్వానిస్తామని అన్నారు. ఆహ్వానాలతో పాటు ప్రత్యేక కూపన్లను అందజేసి ఆ కూపన్ల ద్వారా ప్రతిరోజూ డ్రా తీస్తామని, ప్రదర్శనలకు వచ్చిన వారిలో రోజుకు 30 మంది చొప్పున 90 మందికి డ్రా ద్వారా ప్రేక్షక ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయం నిర్వాహకులు ముత్తవరపు రామారావు, నూతలపాటి మాధవరావు జరుగుల శంకర్రావు, పోపూరి నాగేశ్వరరావు, షేక్ బాజీ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆర్ఒ, ఎఆర్ఒలకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణిచ్చారు. ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని ప్రక్రియలు ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకొని పటిష్టంగా చేపట్టాలన్నారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, సహాయక రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫర్స్ ద్వారా శిక్షణలో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

నోటీసు
మహా రాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.693/2022

బిట్వీన్:-
ఇండియన్ బ్యాంక్, యన్. హెచ్. సర్వీస్ రోడ్ బ్రాంచ్, మంగళగిరి టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా, తరపున బ్రాంచ్ మేనేజర్ ....వాది
మరియు
1) కన్నమనేని ఆదిలక్ష్మి @ ఆదిలక్ష్మమ్మ,
2) పేరం మహేష్ రెడ్డి ... ప్రతివాదులు
1) కన్నమనేని ఆదిలక్ష్మి @ ఆదిలక్ష్మమ్మ,
భర్త: చిన్న వెంకట నారాయణ, వయస్సు 44 సం॥లు, నివాసం: డోర్ నెం.5-61/డి, ఫ్లాట్ నెం.306, క్యాపిటల్ టవర్స్, కంతేరు గేట్ దగ్గర, కురగల్లు గ్రామం-522503, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.
2) పేరం మహేష్ రెడ్డి, తండ్రి: రోసిరెడ్డి, వయసు 46 సం॥లు, నివాసం: డోర్ నెం.9-136, రామాలయం దగ్గర, కురగల్లు గ్రామం - 522 503, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన ప్రతివాది నెం.1 మరియు ప్రతివాది నెం.2 అనే మీకు శ్రీ కోర్టువారు సమన్స్ పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టువారు ప్రతివాదులు, అయిన మీకు దావా సమన్స్ ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియ జేయమని ది. 28.02.2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున, సదరు తేదీన ఉదయం 10.30ని.లకు పై తెలిపిన కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది: 28.02.2025.
మంగళగిరి,
ది.05-02-2025

వాకా రామగోపాల్ గౌడ్,
పిటీషనర్ తరుపున న్యాయవాది, మంగళగిరి.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 186/2019

జెట్టి నాగేశ్వరరావు ..వాది
వర్సస్
కేతనబోయిన కొండమ్మ వగైరాలు .. ప్రతివాదులు
To
2వ ప్రతివాది చిరునామా
కేతనబోయిన అంజమ్మ భర్త చెన్నయ్య,
హిందూ, గృహిణి, వయస్సు 32 సంవత్సరాలు,
మహానాడు గ్రామం, తాడేపల్లి మండలం,
గుంటూరు జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 11-02-2025వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది. లేనిచో మీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 04-02-2025 **ఇట్లు**

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No:328/2019
IN
O.S.No:186/2019

జెట్టి నాగేశ్వరరావు ..పిటిషనర్/వాది
వర్సస్
కేతనబోయిన కొండమ్మ వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు
To
2వ రెస్పాండెంట్ / ప్రతివాది
కేతనబోయిన అంజమ్మ భర్త చెన్నయ్య,
హిందూ, గృహిణి, వయస్సు 32 సంవత్సరాలు,
మహానాడు గ్రామం, తాడేపల్లి మండలం,
గుంటూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:11-02-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 04-02-2025 **ఇట్లు**

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్ / వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

పాఠశాలకు వెళ్లే ఆటో బోల్తా

ఓ విద్యార్థి చేతికి తీవ్ర గాయం, మరికొందరికి స్వల్ప గాయాలు


దీపిక


గౌతం


మన్వేష్


కొప్పూరు అనన్య


వైద్యశాల వద్ద విద్యార్థులు తల్లిదండ్రులు

ప్రజాశక్తి - అచ్చంపేట

తాడువాయి నుండి తాళ్ళచెరువు ఆర్‌సియం పాఠశాలకు విద్యార్థులతో వెళ్తున్న ఆటో బోల్తా కొట్టిన సంఘటన మంగళవారం తాళ్ళ చెరువు పంట పొలాలకు వెళ్లే మలుపు వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం తాడువాయి నుండి తాళ్ళచెరువు ఆర్‌సిఎం పాఠశాలకు ఎనిమిది మంది విద్యార్థులు ఆటోలో వెళ్తుంటారు. రోజులాగానే ఆరోజు కూడా పాఠశాలకు వెళ్లే సమయంలో రోడ్డు మలుపు వద్ద ఎదు రుగా వస్తున్న గొర్రు అమర్చి ఉన్న ట్రాక్టర్ ఆటోను ఢీకొట్ట డంతో ప్రక్కన ఉన్న పొలాల కందకాల్లో పడిపోయింది మూడోతరగతి విద్యార్థి ని కోపూరు అనన్య చేతికి తీవ్రం గాయమైంది బాలికను తల్లిదండ్రులు ప్రసాద్, సంధ్య బాలికను తీసుకొని సత్తన పల్లి మెరుగైన వైద్యం కోసం కోసం వెళ్లారు గౌతమ్, దీపిక, అక్కి, మిల్కీ, హాని, దీవెన, మన్వేష్‌కు స్వల్ప గాయాలు కావడంతో ప్రైవేట్ పాఠశాలలో చికిత్స పొందుతున్నారు.


క్షతగాత్రులను ఆసుపత్రికి తలిస్తున్న పోలీసులు

ఔదార్యం చాటుకున్న పోలీసులు

ప్రజాశక్తి పిడుగురాళ్ల:

ద్విచక్ర వాహనాలు ఢీకొని తీవ్ర గాయపడిన వారిని వెంటనే వైద్యశాలకు తరలించి పోలీసులు తమ ఔదార్యం చాటుకున్నారు. వివరాల ప్రకారం పిడుగురాళ్ల పట్టణ సీఐ వెంకటరావు దాచేపల్లి సిఐ భాస్కరరావు ఇరువురు నరసరావుపేట ఎస్పీ కార్యాలయం వద్దకు వెళుతుండగా నరసరావుపేట సమీపంలోని శాంతినగర్ వద్ద ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే నరసరావుపేట వైద్యశాలకు తరలించారు స్పందించిన సిఐలను స్థానికులు అభినందించారు.


ప్రథమ చికిత్స అందిస్తున్న 108 సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రంలోని దుగ్గిరాల పాత లాకుల వద్ద మంగళవారం జరిగిన ప్రమాదంలో తెనాలి రూరల్ మండలం గ్రామం అంగలకుదురుకు చెందిన రాయపాటి హేమంత్‌కు తీవ్రంగా గాయమైంది. అంగల కుదురు గ్రామం నుంచి విజయవాడ వెళ్తుండగా అత్యంత వేగంగా ఎదురుగా వచ్చిన టాటా మ్యాజిక్ వాహనం ఢీ కొట్టడంతో కుడికాలు మోకాలు వద్ద పూర్తిగా విరిగిపోయి ఎముక బయటకు వచ్చినది దుగ్గిరాల 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందించి తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం గుంటూరు ఆసుపత్రికి తీసుకెళ్ళమనీ సలహా ఇచ్చారు అక్కడి నుండి గుంటూరు ప్రవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసినది. బాధితుడు పెద్ద కాకాని మండలం పరిధి లోని నంబూరు గ్రామం రైల్వే గేట్‌మెన్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు.

కందిచేనును దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎకరం కంది చేనును గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన మాచర్ల మండలం హస్నాబాద్ తండాలో మంగళవారం చోటు చేసుకుంది.బాధితుడు కేతావత్ రతన్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గత జులై నెలలో ఐదు ఎకరాలలో కంది సాగు చేశాడు. పంట చేతికి రావడంతో కంది మొక్కలను కోసి కట్టలుగా వేశాడు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఎకరం కంది చేనును దగ్ధం చేయడంతో మాచర్ల అగ్నిమాపక అధికారులకు ఫోన్ చేయడంతో వారు వెంటనే అక్కడకు చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎస్ ఐ షేక్ మహమ్మద్ షఫీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రూ. లక్ష వరకు వాటిల్లిందని బాధితుడు కేతావత్ రతన్ నాయక్ తెలిపారు.

మంగళగిరిలో బైకులు చోరీ.. ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణ, పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలించిన నిందితులు ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.16 లక్షల, 95 వేల విలువైన 17 మోటార్ సైకిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ ఏ.టీ.వీ రవికుమార్ తెలిపారు. మంగళవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముద్దాయి గుంటూరు గుజ్జన గుండ్ల సెంటరుకు చెందిన నిసనం సతీష్‌గా గుర్తించామన్నారు. సతీష్‌తో పాటు ఆయనకు సహకరించిన షేక్ గౌస్యాను, పి వినోద్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వినోద్ గుంటూరు నల్లపాడు వద్దగల టిడ్కో గృహాల్లో నివాసముంటున్నారనీ, గౌస్య ఆమె భర్త సతీష్‌తో ఉంటూ మోటార్ సైకిల్‌పై తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. రాత్రిపూట ఎవరూ లేని సమయంలో వారు దొంగతనం చేయదలుచుకున్న మోటార్ సైకిల్‌ను మారు తాళం ద్వారా స్టార్ట్ చేసి తీసుకెళ్లేవారని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రవికుమార్

మోటార్ సైకిళ్లను ఇంటి బయట కాకుండా వీలైనంతవరకు ఇంటి లోపల పార్క్ చేసుకోవాలని తెలిపారు. మంగళగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉందని, త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. సిబ్బంది కొరత ఉందనీ, త్వరలో రిక్రూట్‌మెంట్ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డిఎస్పి సిహెచ్ మురళీకష్ణ, సీఐ డి వినోద్ కుమార్, ఎస్సై బి రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'యూత్ ఫర్ మై భారత్' శిబిరంలో వివిఐటి విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకాకాని

నేషనల్ స్వయం సేవక్ (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో అస్సాంలోని అస్సాం అగ్రికల్చర యూనివర్శిటీ నందు జనవరి 21 నుండి 27 వరకూ నిర్వహించిన జాతి సమగ్రతా శిబిరం " యూత్ ఫర్ మై భారత్ " నకు వివిఐటి కళాశాలకు చెందిన బి.వి. అజయ్ కుమార్, సీహెచ్ జీవన ఇద్దరు విద్యార్థులు హజరయ్యారని వివిఐటి కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. యువతను శక్తివంతం చేయడానికి, దేశ నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నం చేయడానికి మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిబిరానికి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలనుండి 200 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను ఎంపికయ్యారు. కేవలం వివిఐటి కళాశాల నుండి ఈసిఈ విభాగానికి చెందిన బి.వి. అజయ్‌కుమార్. సిఎస్ఈ విభాగానికి చెందిన సిహెచ్, జీవన ఎంపిక కావడం విశేషం అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం ద్వారా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఓటరు అవగాహనా సదస్సులు, పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్న తీరును పరిగణలోనికి తీసుకుని ఈ విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. శిబిరంలో విద్యార్థులు సమైక్యతా , నాయకత్వ లక్షణాలు, దేశభక్తి అంశాలపై చర్చలు, సామూహిక కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలనుండి పాల్గొన్న 10 మంది విద్యార్థులతో కలిసి తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా కోలాటం, కూచిపూడి నత్యం, రంగవల్లులను ఈ శిబిరంలో ప్రదర్శించారని తెలిపారు. అనంతరం అజయ్ కుమార్. జీవనను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డా॥ వై. మల్లికార్జున రెడ్డి అకడమిక్ డీన్ డా॥కె.గిరిబాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా॥ ఐ.ఎల్.కె భక్తసింగ్ అభినందించారు.


" యూత్ ఫర్ మై భారత్"కు ఎంపికైన విద్యార్థులతో కళాశాల ఛైర్మన్ విద్యాసాగర్, అధ్యాపకులు

కుడికాలువలో టీ స్టాల్ నిర్వహకుడు గల్లంతు

ప్రజాశక్తి - మాచర్ల


గల్లంతైన విజయసాగర్


మాచర్ల పట్టణ సమీపంలోని నాగార్జునసాగర్ కుడి కాలువలో మంగళవారం యువకుడు గల్లంతు అయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. నాగార్జునసాగర్ రహదారిలో టీస్టాల్ నిర్వహిస్తున్న గుంటూరు విజయసాగర్ మధ్యాహ్నం కుడి కాలువలోకి స్ధాన్నం కోసం దిగి కాలు జారి నీటిలో పడి గల్లంతు అయ్యాడు. వినుకొండ మండలం కొండ్రముట్ల గ్రామానికి చెందిన విజయకుమార్ కొంత కాలంగా మాచర్ల లో అక్క, బావ దగ్గర ఉంటూ టీస్టాల్ నడుపుతున్నాడు. ఇతనికి వివాహం జరిగి ఏడాది అయినట్లు తెలిసింది. ఇటీవల భార్య పుట్టింటికి వెళ్ళినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

సాయి సాధన చిట్ ఫండ్ సంస్థపై కేసు నమోదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం లోని పల్నాడు రోడ్డు లోని సాయి సాధన చిట్ ఫండ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పాలడుగు పుల్లారావుతో పాటు సంస్థ భాగస్వాములపై ఆర్థిక మోసం కేసు నమోదు చేసినట్టు 1వ పట్టణ సిఐ ఎం.వి.చరణ్ తెలిపారు. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఏలూరి సుబ్బారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్టీలు సమయంలో నిర్వహించకుండా సేకరించిన మొత్తాన్ని దుర్వినియోగం చేసి, మోసపూరితంగా వ్యవహరించి పారిపోయినట్లు కేసు నమోదు చేశామని సిఐ చరణ్ తెలిపారు. పుల్లారావు 15 రోజులుగా కుటుంబంతో సహా అజ్ఞాతంలోకి వెళ్లారు. చిట్టీలు వేసినవారు, వడ్డీకి డబ్బులు ఇచ్చిన వారు సైతం ఆందోళనలో ఉన్నారు. పుల్లారావు చిట్టీల డబ్బుతో పాటు వడ్డీలకు పలువురి వద్ద చేసిన అప్పులు కలిపి రూ.300కోట్లు ఉంటాయని ఆరోపణలు వస్తున్నాయి.




మీడియాతో మాట్లాడుతున్న బాధిత రైతు

రూటు మార్చిన దొంగలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉల్లి చేసిన మేలు తల్లి చేయదు అంటారు పెద్దలు. అలాంటి రైతు పండించిన పంట దొంగల పాలవుతోంది. తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో కృష్ణారెడ్డి అనే రైతు పండించిన పంటను దొంగలు దోచుకెళ్లారు. రాజధాని పంట పొలాల్లో ఉల్లిపాయ బస్తాలను దొంగలు దొంగిలించారు. అరుగాలాలు కష్టపడి పండించిన ఉల్లిని రైతు రాత్రి 50 బస్తాలలో నింపి ఉదయాన్నే మార్కెట్‌కు తరలించాలనుకున్నాడు. అయితే ఉదయానికి 19 బస్తాలు గుట్టుచప్పుడు కాకుండా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారు. బాధిత రైతు కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. రాజధాని ప్రాంత పంట పొలాల్లో రాత్రి సమయాల్లో గంజాయి బ్యాచ్ తిరగటం, పొలాల్లో మందు తాగుతుండడంతో రైతులు రాత్రులు పొలాల్లో కాపలా ఉండేందుకు భయపడుతున్నారు. గతంలో పొలాల్లో మోటార్లు దోచుకొని పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. అప్పడప్పుడూ ఒకటి, అర బస్తాలను దోచుకెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా అధిక సంఖ్యలో బస్తాలను ఆటోలలో తరులించుకుపోతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



భయపెడుతున్న కుక్కల గుంపు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఎస్‌బిఐ బజారు బ్రాంచ్ వద్ద కుక్కల సమూహం జనాన్ని భయపెడుతోంది. పొద్దున్నే పారిశుధ్య పనులు చేసే కార్మికులు, వాకర్స్, దేవాలయాలకు వెళ్లే వారిపై దాడికి ప్రయత్నిస్తున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో కుక్కలు భయపెడుతున్నాయి. పలువురు చిన్నారులు సైతం పాఠశాలలకు వెళ్లివచ్చే క్రమంలో కుక్కల దాడిలో గాయాలపాలయ్యారు. దీనిపై అధికారులు సత్వరం స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశీలనకు రావాలని అంధునికి నోటీసు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇతరుల సాయం ఉంటేగాని తిరగలేని వ్యక్తిని జిల్లా కేంద్రానికి రావాలని అధికారులు నోటీసు ఇచ్చారు. పట్టణంలోని సుబ్బాయతోటకు చెందిన త్రిపురం గోవిందరాజు అంధుడు కావడంతో ఎనిమిదేళ్లగా సామాజిక పింఛను పొందుతున్నారు. అయితే ధ్రువపత్రాల పరిశీలన కోసం ఈయన్ను పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఏరియా ఆస్పత్రికి రావాలని చిలకలూరిపేట కమిషనర్ శ్రీహరి బాబు ద్వారా నోటీసు ఇచ్చారు. పట్టణంలో వంద మంది వరకూ అంధులు పింఛను పొందుతుండగా వీరిలో కొంత మందిని 12వ తేదీన, మరికొంత మందిని 25వ తేదీన పరిశీలనకు పిలుస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అంధులను ఇబ్బంది పెట్టడం సరికాదనే విమర్శలు వస్తున్నాయి.



రిక్షాలను అందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు తదితరులు

చెత్త కాకుండా.. మరో జీవనోపాధి చూసుకోండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చెత్తను సేకరణ ద్వారా జీవనం సాగిస్తున్న వారు ఆ పని మానుకొని ఇతర పనుల్లో జీవనోపాధిని చూసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సమకూర్చిన రిక్షాలను నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన ఇద్దరు వేస్ట్ పిక్కర్స్‌కు కలెక్టర్, ఎస్‌పి మంగళవారం అందించారు. పిల్లలను కూడా చెత్త సేకరణ పనులకు కాకుండా బడికి పంపించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుండి పై చదువుల వరకు ఉచితంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువు అందుతుందని, పిల్లలు బాగా చదివితే జీవితాన్ని ఉన్నతంగా మలచుకోవచ్చని, మీ జీవితాలు మారతాయని చెప్పారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపితే అక్కడ పౌష్టికాహారం అందుతుందని, ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పిల్లలన్ని ఉన్నతులుగా తీర్చిదిద్దుకోవడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ మురళి, ఆర్‌డిఒ కె.మధులత, డిబిఆర్‌సి నరసరావుపేట పట్టణ కో-ఆర్డినేటర్ టి.సాంబయ్య పాల్గొన్నారు.

అప్పుడు రూ.150.. ఇప్పుడు రూ.500

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వినియోగించిన విద్యుత్‌కు సమానంగా అదనపు ఛార్జీలు రావడంపై జనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం ట్రూఅప్, సర్‌ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపిన విషయం తెలిసిందే. అయితే తాము అధికారంలోకి వస్తే వీటిని రద్దు చేస్తామని చెప్పిన కూటమి ఇప్పుడు అంతకు మించి భారాలు వేస్తోంది. పట్టణంలోని ఓ భవన నిర్మాణ కార్మికుని కుటుంబం జనవరిలో వాడుకున్న విద్యుత్‌కు బిల్లు రూ.286.50కాగా ఇతర ఛార్జీలన్నీ కలిపి 230 వచ్చింది. ఛార్జీలు పెంచకముందు రూ.150-170కు మించి బిల్లు వచ్చేది కాదని, ఇప్పుడు అంతంత బిల్లు వస్తే తాము ఎలా చెల్లించాలని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల భారం, ఇంటి అద్దెలు, పెట్రోల్ ఖర్చులు తడిసి మోపెడవుతుంటే మళ్లీ కరెండు షాకులేంటని తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు.

చలికాలంలోనూ సెగలు పుట్టించేలా కరెంటు బిల్లులు

భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి వచ్చిన కరెంటు బిల్లు



MIN/ENERGY CHRGS	286.50
FIXED CHARGES	20.00
CUSTOMER CHARGES	45.00
ELECTRICITY DUTY	5.76
INTEREST ON ED	0.05
SURCHARGE	25.00
GRID CHARGES	0.00
SHORT FALL	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (31/36)	0.00
FPPCA Charges (05/22)	51.15
FPPCA Charges (04/23)	38.80
FPPCA Charges (12/24)	43.60
Loss/Gain (+ / -)	0.14
GOVT SUBSIDY	0.00
BILL AMT	516.00
ARREARS	0.00
TOTAL DUE	516.00

వినుకొండలో రియలెస్టేట్ రంగానికి పూర్తి సహకారం

- లంచాలు అడిగినా, నా పేరుతో పర్సంటేజీలు కోరినా లోపలేయిస్తా
- రియల్టర్లు, బిల్డర్ల సమావేశంలో జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ



మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

పరిశ్రమల, భూముల యజమానుల్ని బెదిరించే రోజులు కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లిపోయాయని, వినుకొండలో రియలెస్టేట్ రంగానికి పూర్తి సహకారం ఉంటుందని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణానికి చెందిన రియలెస్టేట్ వ్యాపారులు, బిల్డర్లతో స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. డిటిసిపి, మున్సిపల్ అనుమతి పొందిన లే అవుట్లనే రియలెస్టేట్ వ్యాపారులు అమ్మాలని, సమస్యలేమైనా ఉంటే తాను పరిష్కరిస్తానని చెప్పారు. వెంచర్లకు అవసరమైన లింక్‌రోడ్లు ఏమైనా ఇబ్బంది ఉంటే పరిష్కరిస్తామని చెప్పారు. లేఅవుట్ల అనుమతులకు అధికారులు ఎవరైనా లంచాలు అడిగితే తాటతీస్తామన్నారు. వివాదాలు లేని భూములు మాత్రమే కొని లేఅవుట్లు వేయాలని, నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. 10-20 ఏళ్ల నుంచి వినుకొండ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువ ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని చెబుతామని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర రహదారి కావాలని కోరారని, రోడ్డు వేయడానికి అక్కడ ప్రభుత్వ భూమి ఉందా, కళాశాలకు ఇబ్బంది లేకుండా ఎలా చేయొచ్చో పరిశీలిస్తామని చెప్పారు. ల్యాండ్ కన్వర్షన్ త్వరితగతిన చేసేవిధంగా తహశీల్దార్, రెవెన్యూ అధికారులతో మాట్లాడతామన్నారు. అన్నీ సక్రమంగా ఉన్నా అధికారులు లంచాలు అడిగితే తన దృష్టికి తేవాలని, ఎవరైనా తన పేరు చెప్పి లంచాలు, పర్సంటేజీలు, వాటాలు అడిగినా తన దృష్టికి తీసుకొస్తే కేసులు పెట్టి లోపల వేయిస్తానని తెలిపారు. వివాదాల్లో ఉన్న భూములను కొనుగోలు చేసి అనవసరంగా సమస్యల్లో ఇరుక్కోవద్దని సూచించారు.

నాలుగు పళ్ల విభాగంలో విజేతగా పేట జత

ప్రజాశక్తి - నాదెండ్ల



మండల కేంద్రమైన నాదెండ్లలోని నందికొండ విఘ్నేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు పోటీల్లో భాగంగా మంగళవారం 4 పళ్ల విభాగంలో చిలకలూరిపేటలోని పురుషోత్తమపట్నానికి చెందిన షేక్ అబ్దుల్ సత్తార్, షేక్ అమీర్‌బాబు ఎద్ల జత 3962.2 అడుగుల దూరం లాగి విజేతగా నిలిచింది. బాపట్ల జిల్లా జె.పంగులూరుకు చెందిన గొట్టిపాటి రవికుమార్ యూత్ చిలుకూరి నాగేశ్వరరావు ఎడ్లజత 3923 అడుగులతో రెండోస్థానం, కృష్ణా జిల్లా పెనుములూరు మండలం యనమలకుదురుకు చెందిన అనంతనేని కావ్య, మధు ఎద్ల జత 3576.2 దూరంతో మూడో స్థానం, బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం అనంతవరానికి చెందిన పెడవలి బ్రదర్స్, పివిఆర్ బుల్స్ ఎద్ల జత 3250 అడుగులతో నాలుగో స్థానం సాధించాయి. పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఆంగలూరుకు చెందిన రేగళ్ల హరిబాబు, బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పాతమాగులూరుకు చెందిన చీరబోయిన కోటేశ్వరరావు ఎద్ల జతలు 2832.5 అడుగుల దూరంతో ఐదో స్థానం, గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రికకు చెందిన కెవిఆర్ మెమోరియల్ కేశం పద్మ నాయుడు ఎద్లజాత 2551.4 అడుగుల దూరంలో ఆరో స్థానం, బాపట్ల జిల్లా చీరాల మండలం సావరపాలెనికి చెందిన కొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఎద్ల జాత 2024.1 అడుగుల దూరంతో ఏడో స్థానాన్ని దక్కించుకున్నాయి.



ఖోఖోలో బ్రహ్మనాయుడు పాఠశాల విద్యార్థుల విజయం

ప్రజాశక్తి కారంపూడి : గుంటూరు జిల్లా వడ్డమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బాలోత్సవాల్లో కారంపూడి బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల ప్రతిభ చూపారు. బాలుర విభాగం అండర్-14, 17 ఖోఖో పోటీల్లో విజేతలుగా నిలిచారు. వీరి అభినందన సభ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. విజేతలతోపాటు పిఇటిలు జె.శ్రీనివాసరావు, స్వర్ణరాజును హెచ్‌ఎం అనంతశివ, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



క్యాన్సర్‌పై ఎఎం రెడ్డి ఫార్మసీ విద్యార్థుల అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే శారీరక శ్రమ లేని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నడకతో పాటు నిత్యం వ్యాయామం అలవాటు చేసుకోవాలని, ఆహార నియమాలు పాటించాలని ఎఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతిశ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలోని కాలేజీ విద్యార్థులు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన శాంతిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రాణాంతక క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించి ప్రారంభ దశలో చికిత్స అందించడం ద్వారా దాని బారినుండి బయట పడొచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్‌రావు మాట్లాడుతూ కలుషిత నీరు, గాలి, తెగుళ్లు, పురుగుల నివారణకు వినియోగించే ఎరువులు, పురుగు మందులతో పండించే పంట ఉత్పత్తులతో తినే ఆహారం ద్వారా అనేక మంది వివిధ రకాల క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. భారతదేశంలో క్యాన్సర్ చికిత్స ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ కారకాలు, లక్షణాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు కరపత్రాను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ జి కిరణ్, అకడమిక్ డీన్ డాక్టర్ లక్ష్మీ సురేఖ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్



స్థానిక బాలయోగి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ మంజుల ఆధ్వర్యంలో విద్యార్థినులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తహశీల్దార్ భవానీ శంకర్ హెచ్చరించారు. మండలంలోని ఇరుకుపాలెంలో రేషన్ పంపిణీ (ఎమ్‌డియు) వాహనాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం నార్నెపాడులో రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయనవెంట డిటి లక్ష్మీ ప్రసాద్, డిప్యూటీ సర్వేయర్ తోట సుధాకర్ ఉన్నారు.



కేంద్ర ప్రభుత్వ దగాకోరు బడ్జెట్‌ను వ్యతిరేకించండి

ఆంధ్రప్రదేశ్ రైతు, వ్యవసాయ, కౌలు రైతు సంఘాల నిరసన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను దగా చేసేదిగా ఉందని, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. మంగళవారం గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఏ పి రైతు, వ్యవసాయ, కౌలు రైతు సంఘాల నాయకులు బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా కోతలు విధించారని, దీనివలన పేదలు వలసలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. పేదలు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం ఉందని, ప్రజా పంపిణీ వ్యవస్థకు భారీగా నిధులు తగ్గించడం అన్యాయమన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలోనూ, సబ్సిడీ ఇవ్వడంలోనూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. అదేవిధంగా పేదలకు ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు భారీగా కోతలు విధించడం అన్యాయమని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారే తప్ప, ఏ రంగానికి, అభివృద్ధికి నిధులు బడ్జెట్లో కేటాయించలేదని విమర్శించారు. వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు, పోలవరం నిర్వాసితులకు మొండి చేయి చూపించారని అన్నారు. రాష్ట్ర రాజధానికి నిధులు కేటాయించకుండా మరో మారు రాష్ట్రాన్ని మోసం చేశారని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలస్వామి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, ఎల్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వడ్డేశ్వరం జాతీయ రహదారివద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుండి అందే అర్జీల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ నల్లపాడు శ్రీనివాస కాలనీ నివాసితులు మౌలిక వసతులు కోరుతూ అందించిన అర్జీ మేరకు సదరు కాలనీతోపాటు, నల్లపాడు చెరువు, ఏటుకూరురోడ్ కంపోస్ట్ యార్డ్, బ్రాడీపేట మస్టర్ పాయింట్‌ను తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. శ్రీనివాస కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన మురుగు పారుదల లేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. మెయిన్ రోడ్డులోని ఆక్రమణలను ఆర్అండ్‌బి అధికారులతో సమన్వయం చేసుకొని తొలగించాలన్నారు. నల్లపాడు చెరువును పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకొని అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిఎంఒహెచ్ డాక్టర్ అమృతం, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మణరావు ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

దేశ వ్యాప్తంగా కులగణన జరగాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలంగాణలో నిర్వహించినట్లుగానే దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన అద్భుతమైన వాస్తవాలను వెలికి తీసిందని కేవలం 15.6 శాతం మాత్రమే ఓసీలు ఉన్నారని, వెనుకబడిన కులాల వారు56.33 శాతం, షెడ్యూల్ కులాల వారు 17.43 శాతం, షెడ్యూల్ తెగలవారు 10.45 శాతం, ముస్లింలు 12.56 శాతం, ఉన్నారనే వాస్తవాలను ప్రజల ముందు ఉంచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. తెలంగాణ మాదిరిగానే దేశవ్యాప్తంగా ఓసీలు 15 శాతం లోపే ఉంటారని, 85 శాతం మంది వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, ముస్లింలు ఉంటారని జనచైతన్య వేదిక భావిస్తుందన్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈనెల 3వ తేదీన లోక్ సభలో తెలంగాణ కుల గణన వివరాల ప్రాధాన్యతను తెలుపుతూ దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని కోరటాన్ని ఆయన అభినందించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

అమరావతిపై దుష్ప్రచారం మానుకోండి

తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతిపై వైసిపి దుష్ప్రచారం మానుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మూడు రాజధానుల పేరుతో అమరావతి రాజధాని నిర్మాణ పనులను పూర్తిగా నిలిపివేశారని ఇందుకు గత ఎన్నికల్లో ప్రజలు వైసిపికి తగిన బుద్ధి చెప్పారన్నారు. అమరావతి మునిగిపోతుందని అసత్యమైన ప్రచారాలు చేశారు.. అమరావతి అడవిని తలపిస్తుందని, స్మశానం అంటూ కూడా ఇష్టారీతిన మాట్లాడారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే 45 వేల కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాలు, ఐదు ఐకానిక్ టవర్ల నిర్మాణం జరగనుందని తెలిపారు. అయినా ఇప్పటికీ అమరావతిపై వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం కొనసాగిస్తున్నారన్నారు. రాజధాని అమరావతి నూతన రైల్వే లైన్ నిర్మాణానికి 2,047 కోట్లను విడుదల చేశారని అన్నారు. ఇందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో గుంటూరు నగరంలో కావలసిన ఫ్లై ఓవర్ల నిర్మాణాలు, నందివెలుగు ఆర్వోబీలు మంజూరు అయ్యాయని తెలిపారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

వికీపీడియా ద్వారా ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో డిగ్రీ విద్యార్థులు వికీపీడియాపై అవగాహన పెంచుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని వికీపీడియా ప్రాజెక్ట్ టీం ప్రోగ్రాం మేనేజర్ కపాల్ కౌశిక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో వికీపీడియాపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కపాల్ కౌశిక్ మాట్లాడుతూ 2001 లో అమెరికాకు చెందిన జిమ్మీ వేల్స్, లారీ సాంగర్ వికీపీడియాను కనుగొన్నా రని, నేడు ప్రపంచ వ్యాప్తంగా 350 భాషల ద్వారా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు సంబంధించిన సమస్త విజ్ఞానం గురించి కోట్లాదిమంది తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. te.vikipedia.org లింకు ద్వారా తెలుగు వికీపీడియా లోనికి ప్రవేశించి తెలుగు భాష, సంస్కృతులు, భౌగోళిక స్వరూపాల గురించి అధ్యయనం చేయవచ్చున్నారు. అలాగే తెలుగు వికీపీడియా రచయిత యర్రా రామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వికీపీడియా శిక్షణ అందజేశారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జ్యోత్స్నకుమారి అధ్యక్షత వహించారు. అనంతరం పాల్గొన్న విద్యార్థినిలకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ నల్లపనేని విజయ లక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ వాసిరెడ్డి భవాని, డాక్టర్ దివిజాదేవి, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, డాక్టర్ డి.ధాత్రికుమారి తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న కృపాల్ కౌశిక్

అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయాలి

మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే గళ్లా మాధవి వినతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం ఉండవల్లిలో కలిసి పలు అంశాలపై చర్చించారు. అసంపూర్తిగా ఉన్న బిసి భవన్, అంబేద్కర్ భవన్, నార్త్ ఆడిటోరియంను పూర్తి చేయాలని కోరారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసములో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను వినతిపత్రం రూపంలో ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా "మీతోనే నేను - మీవెంటే నేను" అంటూ నిత్యం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న కృషిని, ఆమె పనితీరును నారా లోకేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ప్రధానంగా రాజధాని అమరావతిలో భాగమయిన గుంటూరులో డ్రైనేజి వ్యవస్థ లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వర్షాకాలం వస్తే ప్రజల కష్టాలు వర్ణనాతీతం అని, గతంలో టిడిపి హయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థకు శ్రీకారం చుట్టామని అని, వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత దానిని నిర్లక్ష్యం చేసి మిగిలిన పనులను వదిలి వేసిందని, కాబట్టి మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను పూర్తి చేయటానికి అవసరమయిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం నిన్న గుంటూరు నగర పాలక సంస్థలో జరిగిన స్టాండింగ్ కమిటి ఎన్నికల్లో ఘన విజయము సాధించటంలో కేంద్రమంత్రి పెమ్మసాని నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎన్డీయే కూటమి నేతలు చేసిన కృషిని లోకేష్ అభినందించారు.



సుమేధా హైస్కూల్లో సూర్యనమస్కారాల పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో రథసప్తమి సందర్భంగా ఆరోగ్య భారతి ద్వారా సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ సూర్యనమస్కారాలు, యోగాసనాలు చేయటం ద్వారా జీవితాంతం ఆరోగ్యంగా జీవించగల మని చెప్పారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆరోగ్య భారతి కార్యకర్తలకు యోగా పుస్తకాలు బహుకరించారు. కార్యక్రమంలో ఆరోగ్యభారతి కార్యకర్తలు భాస్కర్, సంతోష్, పురంధర్, శేషారావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా కెఎస్ లక్ష్మణరావును గెలిపించుకుందాం

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఫిబ్రవరి 27 న జరగనున్న ఉమ్మడి కృష్ణ, గుంటూరు, బాపట్ల జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో అన్ని ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే పేదల గొంతుక లక్ష్మణరావును శాశనమండలికి పంపించాల్సిందిగా మంగళవారం మండలంలోని వరగానిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, గారపాటి రమేష్, నూర్ భాషా సుభాన్ సాహెబ్, గుగ్గిలం సాయిబాబు, కొత్త వెంకటశివరావు తదితరులు పాల్గొన్నారు.



రైతుల అర్జీలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ సంజన సిన్హా

రైతుల అర్జీలను పరిశీలించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఇటీవల మండలంలో ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి వచ్చిన అర్జీలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పేరుకలపూడి గ్రామంలో చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి రైతుల అర్జీలు పరిష్కరిస్తున్న విధానాన్ని తహశీల్దార్ సునీత ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ ఆర్ఐ త్రివేణ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలకు మంత్రి లోకేష్ పరిష్కారం

- వినుకొండ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నో ఏళ్లుగా మరుగున పడిన విద్యారంగం సమస్యలను మంత్రి లోకేష్ స్వల్ప వ్యవధిలోనే పరిష్కరిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఒక్క వాట్సాప్ మెస్సేజ్ చేస్తే రాష్ట్రం మొత్తం మధ్యాహ్న భోజనం పథకం పునఃప్రారంభించడం, ఫీజు బకాయిల చెల్లింపు, మౌలిక వసతుల కల్పన, బోధనా సిబ్బంది నియామకాలే అందుకు నిదర్శనం అన్నారు. మంగళవారం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల 56వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. డిగ్రీలు, పీజీలు చేసిన వారికి ఉద్యోగావకాశాల కోసం విదేశాలకు వెళ్లి లక్షల కోట్ల పెట్టుబడులు



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఆంజనేయులు

తీసుకొచ్చి పరిశ్రమలు పెట్టిస్తున్న మంత్రి లోకేష్‌కి అభినందనలు తెలిపారు. 7 నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారని, వీటి ద్వారా యువతకు 4 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు. జూన్‌లో తల్లికి వందనం పథకం అమలు కాబోతోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులను పరీక్షలు, పోటీ పరీక్షల కోసం సన్నద్ధం చేసేందుకు మంత్రి లోకేష్ చెన్నై ఐఐటి ప్రొఫెసర్లతో "విద్యాశక్తి" కోచింగ్ ఇస్తున్నారని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద అనంతపురం, గుంటూరులో విద్యాశక్తి మొదలుపెట్టి జేఈఈ బోధన చేస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం ఎవరైతే బాగా చదివి మంచి మార్కులు సాధిస్తారో వారికి ప్రతిభ ఉపకార వేతనాలు అందిస్తామని గోనుగుంట్ల సత్యనారాయణ మెమోరియల్ స్కాలర్‌షిప్‌ల కింద మొదటి మూడు బహుమతులు అందిస్తామన్నారు.

విలువలతో కూడిన విద్య

ప్రజాశక్తి - పెదకూరపాడు

గ్రామీణ ప్రాంతాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని శ్రీ వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్ మరియు కాలేజీ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ శిరీష అన్నారు. మంగళవారం ఆ విద్యాసంస్థల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ తక్కువ ఫీజులతో మహా నగరాలలో ఉన్న విద్య సంస్థలకు ధీటుగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఇంటర్మీడియట్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి వి. రమేష్, విద్యా వేత్తలు కొల్లి నాగేశ్వరావు, పి రాఘవ రాజు, అధ్యాపక బందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు పిపిఇ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ :

నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (నమస్తే) పథకం కింద పట్టణంలోని సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్‌కు పిపిఇ కిట్లను మున్సిపల్ కమీషనర్ వేణుబాబు అందించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నమస్తే పథకం కింద విడుదలైన పిపిఇ కిట్లను ఆరుగురు క్లీనర్లకు అందించారు. ఈ సందర్భంగా వేణు బాబు మాట్లాడుతూ పిపిఇ కిట్లు వలన కార్మికులకు పూర్తి స్థాయి రక్షణ ఏర్పడుతుందని, దీని వలన ప్రమాదాలు, అనారోగ్యాల బారిన పడే అవకాశముండదని తెలిపారు.



కిట్లు అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ వేణుబాబు

10న బీసీల రిలే నిరాహార దీక్ష

బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు

ప్రజాశక్తి- మాచర్ల :

మాచర్లలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 10వ తేదీన రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కేటాయించగా దాన్ని వివిధ ఓసి సామాజిక వర్గాలు అనుభవిస్తూ బీసీలను అవహేళన చేస్తున్నారన్నారు. మొత్తం బీసీలు 16 మంది కౌన్సిలర్స్ ఉండగా ఐ డబ్బ్యూ నేపంతో ఇన్‌ఛార్జిలమంటూ చైర్మన్ పదవిని అనుభవిస్తున్నారన్నారు. మున్సిపల్ అభివృద్ధికి వచ్చిన డబ్బులను దుర్వినియోగం చేస్తూ రాజకీయ నేతలకు కొమ్ము కాస్తున్న అధికారులపై చార్యతీసుకోవాలన్నారు. మాచర్ల పట్టణ అభివద్ధి దష్ట్యా ప్రతి వార్డులోని బీసీల అందరిని ఏకం చేసి బీసీలకు కావలసిన వాట చైర్మన్ పదవిని ఇచ్చి బీసీలకు క్షమాపణ చెప్పకపోతే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ విషయంపై పురపాలక సంఘ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు బీసీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుండాల సైదులు

పాలిథిన్ కవర్లతో పారిశుధ్యానికి, ప్రజారోగ్యానికి ప్రమాదం

నిషేధిత పాలిథిన్ కవర్ల విక్రయాలపై నిఘా, దాడులు : మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు

ప్రజాశక్తి-చిలకలూరిపేట



పట్టణ పారిశుధ్యానికి, పర్యావరణానికి, ప్రజలకు హాని కలిగిస్తున్న పాలిథిన్ కవర్లను ప్రజలు వినియోగించరాదని, నిషేధిత పాలిథిన్ కవర్లను వినియోగిస్తే చర్యలు తీసుకుంటా మని మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరిబాబు మంగళవారం తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 120 మైక్రాన్ కన్న తక్కువ పాలిథిన్ కవర్లు విక్రయించినా, వినియోగించినా చర్యలు తీసు కుంటామన్నారు. ఆహార పదార్థాలను, వేడి టీ వాటికి ప్లాస్టిక్ కవర్లు వినియో గించటం వల్ల ప్లాస్టిక్ కరిగి మన శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ అనర్థాలకు కారణ మౌతుందన్నారు. వ్యాపారులు తమ లాభాల కోసం తక్కువ మందం ఉన్న కవర్లు, నలుపు, ఇతర రంగులతో ఉన్న కవర్లను సైతం యథేచ్ఛగా విక్రయిస్తున్నారని, కూరగాయలు, నిత్యా వసరాల సరుకులను వాటిలోని ప్యాక్ చేసేస్తున్నారన్నారు. వీటిపై నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. వినియోగించిన పాలి థిన్ కవర్లను మురుగు నీటి కాల్వల్లో వేయడం వల్ల మురుగు నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి పారిశుధ్యానికి విఘాతం ఏర్పడు తుందన్నారు. వీటిని తిన్న ఆవులు సైతం మృత్యు వాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నుంచి వచ్చే సమయంలోనే ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ సంచులను తెచ్చుకోవాలన్నారు. పాలిథిన్ కవర్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరగాలని, ఈ దిశగా చర్యలు చేపడతామని చెప్పారు.



ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

భావన రుషి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే 'కన్నా'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భావనఋషి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం పాల్గొన్నారు. సత్తెనపల్లి పట్టణంలో 20, 24 వార్డుల్లో జరిగిన వార్షిక కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి యువ నాయకుల యెలినేడి శ్రీనివాస్ నిర్వహించిన అమ్మవారి శ్రీ చక్ర పూజలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేని సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామస్వామి, నాగేశ్వరావు పాల్గొన్నారు.



కమిషనర్‌ను కలిసిన నాయకులు

సమస్యలపై స్పందించిన పంచాయతీ రాజ్ కమిషనర్

ప్రజాశక్తి - అమరావతి

తాడేపల్లి పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు లేమల్లె పంచాయతీ కార్యదర్శి మైలవరపు కృష్ణ తేజ పంచాయతీరాజ్ కమిషనర్‌ను మంగళవారం కలిసి పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు. స్పందించిన కమిషనర్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రమేష్, నాయకులు నాగేశ్వరావు, అన్వార్ బాషా,విజయ్, సాయిరాం, ఖాదర్ బాషా పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో ప్రభాకరరావు

పారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ళ గ్రామంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో కె.ప్రభాకర రావు తెలిపారు. సైడు కాలువలలో మురుగు పేరుకుపోయి మురుగునీరు పారుదల లేక కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయి. అధిక సంఖ్యలో పారిశుద్ధ కార్మికులచే మురుగు తొలగింపు పనులను మంగళవారం చేపట్టారు. పనులను ఎంపీడీవో పర్యవేక్షించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, విడపలపాటి హనుమయ్య, లింగా శివ,దండే సురేష్, దండే కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని సొలసకు చెందిన సిఆర్ పిఎఫ్ కానిస్టేబుల్ దావల చినమార్తయ్య సెలవుపై ఇంటికి వచ్చి సోమవారం గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చినమార్తయ్య అంత్యక్రియలను గ్రామంలో మంగళవారం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

పంటబీమా పెంచి మరిన్ని పంటలను చేర్చండి

ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతుల పంట బీమాను త్వరితగతిన అందజేయడానికి బీమా కంపెనీల సంఖ్యను పెంచాలని, బీమా పరిధిలోకి మరిన్ని పంటలను చేర్చాలని మంగళవారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు పండించే ప్రతి పంటకూ, ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలని తెలిపారు. లోక్ సభలో ఎంపి మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వెనుకబడిన పల్నాడు ప్రాంత రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయం దేశ ప్రగతికి వెన్నెముక అని ప్రపంచానికే భారతదేశం ఆహార భాండాగారం కావాలని బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించారని తెలిపారు. అయితే రైతులు పండిస్తున్న సుమారు 200 పంటలకు గాను, కేవలం సుమారు 60 పంటలకే బీమాను వర్తింపజేస్తున్నా రని ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా పబ్లిక్ రంగంలో 5, ప్రైవేట్ రంగంలో 15 మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. ఫసల్ బీమా పథకాన్ని బ్లాక్ లెవెల్ నుంచి గ్రామ స్థాయికి విస్తరింపజేసినట్లే పండించే ప్రతి ఎకరాకూ, ప్రతి పంటకూ బీమా వర్తింపజేసే విధంగా నిర్ణయాలను తీసుకోవాలని తెలిపారు. దీనిపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ స్పందిస్తూ "ఫసల్ బీమా యోజనలో సాంకేతికతను ఉపయోగిస్తున్నామని రిమోట్ సెన్సింగ్ డేటా ద్వారా పంట నష్టాన్ని అంచనా వేస్తున్నామని తద్వారా బీమా కంపెనీలు బీమా చెల్లింపులు చేయడం సులభతరం చేశామని చెప్పారని పేర్కొన్నారు.

స్వామి వారి కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి పెదకూరపాడు

మండలంలోని లగడపాడులో శ్రీ భద్రావతి సమేత భావన రుషి దేవాలయంలో స్వామివారి తృతీయ కళ్యాణ మహోత్సవం మంగళవారం జరిగింది. ఆలయ ధర్మకర్త అనుముల వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహోత్సవానికి కమిటీ సభ్యులు చల్లపల్లి సత్యం పెద్ద శ్రేష్ఠి బండారు వెంకటేశ్వర్లు, బండారు నాగరాజు అనుముల రామారావు పుట్టా వెంకట్రామయ్య సహకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానానికి చిల్లాపల్లి సత్యం సహకరించారు.

గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి : ఎస్‌పి

ప్రజాశక్తి దుగ్గిరాల

గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చటానికి కషి చేస్తున్నట్టు ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంజాయితో సంబంధం ఉన్న 110 మందిని అదుపులో తీసుకున్నామని చెప్పారు. దుగ్గిరాల మండలంలో ఇటీవల తొమ్మిది మందిని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. కళాశాలలకు గంజాయి ఎవరు సరఫరా చేస్తున్నారో తెలుసుకునేందుకు నిఘా పెట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా మార్చి 31 నాటికి ఐదువేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామనీ, ఇప్పటికే 1300 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల భద్రత సైబర్ క్రైమ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రౌడీ షీటర్లను అదుపులో చేయటం వలన నేరాల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవమేననీ, 400 మంది కానిస్టేబుళ్లను కొత్తగా రిక్రూట్ చేశామని వారు త్వరలో విధుల్లో చేరుతారని తెలిపారు. మండల పరిధిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉన్న ప్రదేశాలలో సిబ్బందిని నియమిస్తామన్నారు. ఈ ప్రాంతాల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయనీ, వీటిపై ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని స్థానిక ఎస్ఐను ఆదేశించారు. అంతకుముందు గ్రామంలో పరిస్థితిని, ప్రధాన కూడళ్లను పరిశీలించారు. స్థానిక స్టేషన్ సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మంగళగిరి రూరల్ సీఐ వై శ్రీనివాసరావు స్థానిక ఎస్సై ఎస్ వెంకట రవి పాల్గొన్నారు.



దుగ్గిరాలలో మాట్లాడుతున్న ఎస్‌పి



పోస్టర్ ఆవిష్కరణలో బీజెఆర్ కమిటీ బృందం

'లక్ష డప్పులు వేయి గొంతులు' విజయవంతం చేయాలి

ప్రజాశక్తి తెనాలి

ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఈనెల 7న హైదరాబాద్ ట్యాంక్ బండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాబు జగజ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు ఎం సురేష్ కోరారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయటాన్ని స్వాగతించారు. కమిటీ సభ్యులతో కలిసి కార్యక్రమ పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి ఎన్ సద్గుణ రావు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షురాలు ఏ చిన్ని, పి వందన రాజు, బి సురేష్, కె శరత్, టి రాజేష్, కె చిరంజీవి, పి ఆదాం పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లడుతున్న తోట వీరయ్య

టీచ్ టూల్ ద్వారా మెరుగైన విద్యాబోధన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను మెరుగు పరచడానికి టీచ్ టూల్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని టీచ్ టూల్ రాష్ట్ర పరిశీలకులు తోట వీరయ్య అన్నారు. మంగళవారం కొత్తపేట మండల విద్యావనరుల కార్యాలయంలో నిర్వహించిన టీచ్ రూల్ రివ్యూ కార్యక్రమంలో ఆయన పరిశీలకులుగా పాల్గున్నారు. వీరయ్య మాట్లాడుతూ శిక్షణ పొందిన అబ్జర్వర్స్‌ను పాఠశాలలో తరగతి పరిశీలన విధానాలపై ప్రశ్నించారు. ఎంఈఓ ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తరగతి గది బోధనాభ్యసనలో పరిశీలన కీలకమైన అంశమన్నారు. స్విఫ్ట్ చాట్ యాప్ లో ఆంధ్రప్రదేశ్ టీచర్ బాట్ లో టీచర్ అబ్జర్వేషన్ ఓవర్ వ్యూ వీడియోలను చూసి క్విజ్ పూర్తి చేయాలన్నారు. ఎంఈఓ-2 వి జయంతిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యార్థుల పరిచయాలను పరిశీలించి, బోధనా శైలిని మెరుగుపరచడంలో టీచ్ టూల్ సహాయపడుతుందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ టీచర్ బాట్ ద్వారా ఉపాధ్యాయులు వీడియోలు ద్వారా సమీకరించిన వ్యూహాలను, నైపుణ్యాలను విద్యార్థులకు అన్వయించాలని సూచించారు. సమావేశంలో మండలంలోని ఎంపికైన టీచ్ టూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

ప్రజాశక్తి మంగళగిరి

భవన నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిఐటియు నాయకులు వి.వి. జవహర్ లాల్ అన్నారు. మంగళవారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం అధ్యక్షులు టి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జవహర్‌లాల్ మాట్లాడుతూ 22 మార్చి నుండి ఈ శ్రమ పోర్టల్ అమలు జరగడం లేదని అన్నారు. పోర్టల్ అమలైతే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. వెంటనే ఈ శ్రమ పోర్టల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అమలులో ఉన్న సంక్షేమ బోర్డును నేటి పాలకులు విస్మరించారని విమర్శించారు. కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా పాలకుల విధానాలు ఉండాలన్నారు. సమావేశంలో సీనియర్ సిఐటియు నాయకులు జె వి రాఘవులు, సంఘం కార్యదర్శి ఎస్.కె జానీ భాష, ఉపాధ్యక్షులు పి శంకర్రావు, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, సంఘం నాయకులు ఎన్ శివ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వి.వి. జవహర్‌లాల్

కీటక జనిత వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి తెనాలి

ఆశా డే సందర్భంగా స్థానిక సుల్తానాబాద్, సాలిపేట పట్టణ ఆరోగ్యకేంద్రాల్లో అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఎమ్ఓ మాట్లాడుతూ వ్యాధుల నియంత్రణకు దోమలను అరికట్టడం ముఖ్యమన్నారు. ప్రజలు దోమ తెరలను తప్పక వాడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నులిపురుగుల నివారణ మాత్రలను ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా కేన్సర్ వ్యాధిపట్ల స్త్రీలకు అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వి మహిత, డాక్టర్ దివి కిషోర్ కుమార్, సబ్ యూనిట్ అధికారి ఎ బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్స్ పి వెంకటేశ్వరమ్మ, చింతల ప్రసన్న పుష్పలత, షేక్ నవీద్, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

ప్రథమ స్థానంలో వేజెండ్ల బాలిక విద్యార్థులు

ప్రజాశక్తి చేబ్రోలు

అండర్ 14 బాలికల విభాగం వాలీబాల్ ఆటల పోటీల్లో ప్రథమ స్థానములో విజయం సాధించిన వేజెండ్ల జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు. అండర్ 17 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ తెలిపారు. క్రీడాకార విద్యార్థులను శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు టి.వెంకటేశ్వరావును పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల కమిటీ గ్రామ పెద్దలు అభినందించారు. బాల మహోత్సవ సందర్భంగా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జనవరి 31 నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు రాష్ట్రస్థాయిలో ఈ వాలీ బాల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె చంద్రశేఖరరావు, కె శ్రీని వాస రావు, జి కమలయ్య, ఎన్ విజయలక్ష్మి, వై అన్న పూర్ణ, విద్యా కమిటీ చైర్మన్‌పఠాన్ రజియా పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

'కంది' సాగులో సమగ్ర పంటల యాజమాన్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని పెదపరిమిలో రైతు సేవాకేంద్రం వద్ద 'కంది సాగులో సమగ్ర పంటల యాజమాన్యం', పొలం పిలుస్తోంది' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ఎన్ వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ శాఖాధికారి కె శ్రీరంజని పాల్గొన్నారు. శాస్త్రవేత్త వెంకటలక్ష్మి మాట్లాడుతూ కంది పంట ప్రస్తుతం పూత,కాయ దశలో ఉందని,మారుకా మచ్చల పురుగు, కాయ ఈగ వంటి తెగుళ్ల పంటను ఆశిస్తాయని తెలిపారు. మారుకా మచ్చల పురుగు నివారణకు థియోడికార్బ్ 1 గ్రా॥ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ .4 గ్రా మందును లీటరు నీటికి కలిపి వారం రోజులకు ఒకసారి పిచికారీ చేయాలన్నారు. కాయ ఈగ పంటను ఆశించినప్పుడు బయటికి కన్పించదని, పిల్ల పురుగులు కాయలోపలే గింజలను తినివేస్తాయని చెప్పారు. నివారణకు లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లేదా థయోక్లోఫ్రిడ్ 0.7 మి.లీ లేదా థియోమిదాక్సమ్ 25 డబ్ల్యు జి.4 గ్రా॥ మందులను పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. పంట నమోదు చేసుకున్న రైతులందరూ తప్పని సరిగా ఈకేవైసి చేసుకోవాలని ఎఓ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వీర రాఘవయ్య

వరల్డ్ క్యాన్సర్ డేపై అవగాహన

ప్రజాశక్తి, పెదనందిపాడు

వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా మంగళవారం స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య మాట్లాడుతూ మన ఆహారపు అలవాట్లులో వచ్చిన మార్పులు శరీరానికి తగినంత శ్రమ లేని కారణంగా మానవ శరీరంలో కణ విభజన గతి తప్పి ఎక్కువ మంది క్యాన్సర్ భారిన పడుతున్నారని తెలిపారు. అందరూ క్రమ పద్దతిలో జీవిస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కె ప్రతాప్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ శారద

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను వ్యాక్సిన్ ద్వారా నియంత్రించవచ్చు

ప్రజాశక్తి తెనాలి

మహిళల్లో ఎదురయ్యే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా నియంత్రించవచ్చని డాక్టర్ డి.శారద చెప్పారు. స్థానిక కొత్తపేటలోని ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శారద మాట్లాడుతూ 9 నుంచి 14 సంవత్సరాల లోపు బాలికలకు రెండు డోసులు, 45 సంవత్సరాల లోపు మహిళలకు 3 డోసులు హెచ్పివి వ్యాక్సిన్ చేయించుకుంటే గర్భాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నియంత్రించవచ్చునన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యిని ఎస్ రాజ్యలక్ష్మి, కె బెన్హర్, బిటివిఎస్ నారాయణ, ఏ.వి. ప్రసాద్, ఎం వెంకటేశ్వరరావు, కన్వీనర్ ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏజీఎం మురళీ ష్ణ

క్రీడలతో మానసిక ఆరోగ్యం : మురళీ కృష్ణ

ప్రజాశక్తి మంగళగిరి

క్రీడల వలన విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పెరుగుతుందని చైతన్య విద్యాసంస్థల ఏజీఎం మురళీకృష్ణ అన్నారు. మంగళగిరి షరాఫ్ బజార్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం స్పోర్ట్స్‌డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మురళీ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో పాల్గొంటే మెదడు చురుగ్గా పనిచేయడమేకాక పోటీ తత్వం పెరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఆర్.ఐ రామారావు, ప్రిన్సిపల్ కుక్కమళ్ళ వాసు, కోఆర్డినేటర్ కష్ణవేణి లతో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



స్టాండింగ్ కమిటీ సభ్యులకు సత్కారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరునగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయిన ఆరుగురు కార్పొరేటర్లను టిడిపి, జనసేన నాయకులు మంగళవారం సత్కరించారు. స్థానిక అమరావతి రోడ్డులోని జనసేన కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గళ్ళా మాధవి, బూర్లరామాంజనేయులు, నశీర్ అహ్మద్, జనసేన రాష్ట్ర నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు ,నగరపాలక సంస్థ తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర (నాని) తదితరులు పాల్గొన్నారు. కార్పొరేషన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

విజ్ఞాన్స్ విద్యార్థినికి తైక్వాండోలో పతకం

ప్రజాశక్తి-గుంటూరు



విద్యార్థినిని అభినందిస్తున్న లావు రత్తయ్య, తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూని వర్సిటీ విద్యార్థిని తైక్వాండో లో జాతీయ స్థాయి బంగారు పతకం సాధించిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలి పారు. మంగళవారం వర్సిటీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ యూనివర్సిటీలో రెండో సంవత్స రం సీఎస్‌ఈ చదువుతున్న ఆర్.కళాజ్యోత్స్న ఇటీవల తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన 40వ జాతీయ సీనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ 2024-25లో బంగారు పతకం సాధించిందని వెల్లడించారు. కళాజోత్స్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున అండర్ 67 కేజీల సీనియర్ ఉమెన్ కేటగిరీలో పాల్గొని బంగారు పతకం కైవసం చేసుకుందన్నారు. కళా జోత్స్నను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి తదితరులు అభినందనలు తెలిపారు.



శిక్షణ పొందిన అధ్యాపకులతో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్

ఎఐసిటిఇ సర్టిఫికెట్ కోర్సులో ఆర్‌విఆర్ జెసి అధ్యాపకుల ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుంటూరు

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) జాతీయ స్థాయిలో అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక అంశాలలో నిర్వహించిన శిక్షణలో తమ కళాశాల అధ్యాపక బృందానికి అవకాశం లభించిందని, ఇది విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనకు దోహదపడుతుందని అర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. కోర్ ఇంజనీరింగ్‌లోని మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కెమికల్ తదితర విభాగాలలోని అధ్యాపకులకు ఏఐసిటిఈ క్వాలిటీ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం ద్వారా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై పి.జి సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించి ఆరు నెలల పాటు శిక్షణను అందించారన్నారు. ఈ శిక్షణలో కళాశాల నుండి 13 మంది అధ్యాపకులు పాల్గొన్నా రని తెలిపారు. మంగళవారం కళాశాల యాజమాన్యం ఆయా అధ్యాపకుల్ని అభినందించి, కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

శారీరక ఆరోగ్యంతో మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న రవికుమార్

శుచి కరమైన ఆహారం మంచి ఆరోగ్యంతోపాటు ఆరోగ్యకరమైన ఆలోచనలు రావడానికి దోహదం చేస్తుందని మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యు.రవికుమార్ అన్నారు. స్థానిక టిజెపిఎస్ కాలేజి ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'ఆరోగ్యకరమైన మనస్తత్వం-వ్యక్తిత్వం' అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సమయపాలన పాటించడం, ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరుచుకోవటం, మనల్ని బలహీనలు అంటూ వెనుకకు లాగే మనుషలకు దూరంగా ఉండటం, సామాజిక మాధ్యమాలను మన అభివృద్ధికి మాత్రమే ఉపయోగించడం, వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా చేయడం వంటి తదితర చర్యల వల్ల ఆరోగ్యం, మంచి ఆలోచనలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస.అనితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ ఏ.భానుమురళి, ఆంగ్ల విభాగాదిపతి జి.భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన జీవన విధానం అలవర్చుకోండి

జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



మాట్లాడుతున్న డాక్టర్ సుందరాచారి

కాన్సర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ జీవన విధానాన్ని మెరుగుపర్చుకోవాలని గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుందరాచారి పేర్కొన్నారు. ప్రపంచ కాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో నాట్కో క్యాన్సర్ సెంటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. నాట్కో వైద్యులు నర్సింగ్ సిబ్బందితో పాటు గుంటూరు వైద్య కళాశాల, ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలలో వివిధ విభాగాలలో పని చేస్తున్న పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు మరియు హౌస్ సర్జన్‌లు ఈ సదస్సులో పాల్గొన్నారు. డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ ఆధునిక జీవితంలో మానవుడు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా, ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలలో పాల్గొనా లన్నారు. ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం వలన అధికంగా క్యాన్సర్ బారిన పడుతున్నందున అందరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ కోరారు. నాట్కో కోఆర్డినేటర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ వైద్యులు , నర్సులు అంకిత భావంతో పనిచేస్తుండడంతో నాట్కో క్యాన్సర్ సెంటర్ పరిసర ప్రాంతాల నుండి వచ్చే క్యాన్సర్ రోగుల పాలిటి వరంగా మారిందని చెప్పారు. నాట్కో వైద్యులు డాక్టర్ శివరామకృష్ణ , డాక్టర్ వెంకారెడ్డి, డాక్టర్ మాధురి, డాక్టర్ అనిల్ కుమార్ క్యాన్సర్ రావడానికి కారణాలు, నిర్ధారణ, నివారణ , చికిత్స పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమంలో లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మురళీకృష్ణ , డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ మురళీ నర్సింగ్ సూపరింటెండెంట్ విజయకుమారి పాల్గొన్నారు. అనంతరం జిజిహెచ్‌లోని నాట్కో క్యాన్సర్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు.

డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు



బ్యానర్ ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్‌ఒ, ఇతర అధికారులు, వైద్యులు

ఈరోజు ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం ఒమేగా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌ను ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయలక్ష్మి మాట్లాడుతూ తొలి దశలో క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా, పరిష్కారం సులభం అవుతుందని తెలియజేశారు. ప్రపంచ క్యాన్సర్ దినం బ్యానర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ.శ్రావణ్‌బాబు, డాక్టర్ సిహెచ్ రత్న మన్మోహన్, డాక్టర్ ఇ.అన్నపూర్ణ, డాక్టర్ బి.ఎస్.ఎస్.రోహిణి రత్నశ్రీతో పాటు ఒమేగా హాస్పిటల్ నుండి చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం.జి.నాగకిషోర్, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి. గీతారుక్మిణి, సెంటర్ హెడ్ హేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలపతిలో ఫార్మా అనాకాన్ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు



డాక్టర్ సోమేశ్వరరావును సత్కరిస్తున్న వై.వి.ఆంజనేయులు తదితరులు

లాంలోని చలపతి ఫార్మసీ కళాశాలలో 'బియాండ్ ద బీకర్ గ్రీన్ టూల్స్ ఫర్ ద మోడరన్ ఎనలిస్ట్' అను అంశంపై రెండ్రోజుల సదస్సు మంగళవారం ప్రారంభం అయ్యింది. చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సదస్సులో హైదరాబాద్ జీవన్ సైంటిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ కె.సోమేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రంగాలలోకి ఫార్మసీ విద్య నిత్య నూతనమైనదని, ఎప్పటికప్పుడు మారుతున్న జీవనశైలి, కొత్త వ్యాధుల నిర్మూలనకు, అభివద్ధి చెందుతున్న సాంకేతికతను అనుసరించి కొత్త ఔషధములు కనిపెట్టడంలో ఫార్మసీరంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. ఒక ఔషధం ముడిసరుకు తయారీ నుండి ఆ ఔషధ వాడకం తర్వాత సంభవించే మంచి గానీ, దుష్ప్రభావాల మీద పరిశోధన జరపాలంటే వివిధ రకాల అనలిటికల్ పరికరాల అవసరం ఉందని, కావున ప్రతి విద్యార్థి చదువుకునే సమయంలోనే వివిధ పరికరములపై శిక్షణ పొందాలని సూచించారు. ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ఈ సదస్సులో 8 కళాశాలల నుండి 209 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లకు సరిపడా ఆహారం సరఫరా చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు



సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

అన్న క్యాంటీన్లకు వచ్చిన వారికి ఆహారం అందలేదని ఫిర్యాదులు రాకుండా, డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించా లని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీని వాసులు తెలిపారు. మంగళవారం మిర్చియార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీ న్‌ని జిఎంసి ఇంజినీరింగ్ అధికారు లతో కలిసి పరిశీలించి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో అన్న క్యాంటీన్లకు పేద ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందన్నారు. నగరంలోని 7 క్యాంటీన్ల ద్వారా ప్రతిరోజు పూటకు రూ.5 కే ఆహారం తింటున్నారన్నారు. అందరికీ ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించా లన్నారు. క్యాంటీన్‌లో అందించే తాగునీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి క్యాంటీన్‌లో నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని, అక్షయపాత్ర సిబ్బంది, జిఎంసి అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంటీన్‌లో క్యూ ఆర్ కోడ్ బోర్డులు కనిపించేలా ఏర్పాటు చేయాలని, ప్రజలు తమ అభిప్రాయాలను క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చన్నారు.

27న వర్సిటీలో ఉర్దూ విభాగంలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఉర్దూ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్ తెలిపారు. లినాన్ ఫిక్షన్ లిటరేచర్ ఇన్ ఉర్దూ ఇంగ్లీష్ అండ్ సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్‌లి అనే అంశంపై యూజీసీ సహకారంతో ఈనెల 27, 28 తేదీల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సదస్సు బ్రోచర్ ను విసి కే. గంగాధరరావు ఆవిష్కరించారు. అనంతరం రెక్టర్ ఆచార్య కే. రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహా చలం సదస్సు నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తా మన్నారు. ఉర్దూ విభాగం సమన్వయకర్త డాక్టర్ షేక్. షాబాద్, అధ్యాపకులు డాక్టర్ ఫౌజియా, డాక్టర్ షబ్బీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు



పోటీల్లో విజేతలకు బహుతులు అందచేస్తున్న అధికారులు

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని పరీక్షాభవన్‌లో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్‌కోర్ సౌజ న్యంతో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. విద్యార్థులను ఉద్దేశించి ఉర్దూ డిఐ ఖాసిం మాట్లాడుతూ భూమిపై ప్రాణికోటి మనగడకు చిత్తడి నేలలే మూలమని, నీటి వనరులకు, మంచినీటికి మూలాలుగా ఉన్న చిత్తడి నేలలు భూమి ఉపరితలం నుంచి వ్యర్థాలను వడపోస్తాయన్నారు. సముద్రం, నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతంలో లోతు తక్కువ ఉండి ఎక్కవ కాలం నీటి నిల్వ ఉండే భూములను చిత్తడి నేలలు అంటారన్నారు. మంచి నీటి సరస్సులు, ఉప్పునీటి సరస్సులు, మడ అడవులున్న తీర ప్రాంతాలన్నీ చిత్తడి నేలలేనని అన్నారు. అలల తాకిడికి దెబ్బ తినకుండా ఈ చిత్తడి నేలలు అడ్డుకట్ట వేస్తాయన్నారు. అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపల గుడ్లు పెట్టడానికి ఈనేలలు చాలా అనువుగా ఉంటాయన్నారు. నీటి నాణ్యతను పెంచడంలోని కాలుష్య కారకాలను గ్రహించడంలోను ఎంతో ప్రాధాన్యతను పోషిస్తాయని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షేక్.గౌసుల్‌మీరా, ఎంఇఒ బి.వి.రమణయ్య, జ్యోతి కిరణ్, ప్రధానోపా ధ్యాయులు వసుంధర పాల్గొన్నారు.